విశాలాంధ్ర
విజయనగరం
పేజి నెం. 8
గురువారం 31, జూలై 2025

విజయనగరం ఏఎంసీ పాలకవర్గం ప్రమాణస్వీకారం

విశాలాంధ్ర - విజయనగరం ఫోర్ట్: విజయనగరం వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ (ఏఎంసీ) పాలకవర్గ సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ కర్రోతు నర్సింగ్‌రావు మాట్లాడుతూ అశోక్ గజపతిరాజు ఆశీస్సులతో విజయనగరం నియోజకవర్గ ఎమ్మెల్యే అతిథి గజపతిరాజు సూచనలతో కూటమి నాయకులు ఆశీస్సులతో పాలకవర్గం ఏర్పడిందని ఆయన అన్నారు. విజయనగరం మార్కెట్ కమిటీ అభివృద్ధికి తోడ్పడతామని ఆయన అన్నారు. రైతుల సంక్షేమమే ప్రధాన లక్ష్యం అని అన్నారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి పాలవలస యశస్వి పాల్గొన్నారు.

భూ ఆక్రమణదారులపై కఠిన చర్యలు

- రైతుల సమక్షంలోనే రీ సర్వే
- తహశీల్దార్ ఎన్.కూర్మనాథంతో

విశాలాంధ్ర ప్రత్యేక ఇంటర్వ్యూ

విశాలాంధ్ర - విజయనగరం రూరల్: భూ ఆక్రమణదారులపై కఠిన చర్యలు తప్పవని, రైతుల సమక్షంలోనే ఈ సర్వే నిర్వహించామని విజయనగరం తహశీల్దార్ ఎన్.కూర్మనాథం అన్నారు. విశాలాంధ్ర ప్రతినిధితో ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన పలు విషయాలను చర్చించారు.

ప్రశ్న:- భూ ఆక్రమణదారులపై ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు ?

తహశీల్దార్:- ప్రస్తుతం జరుగుతున్న రీ సర్వే అనంతరం ఎక్కడైనా భూమి ఆక్రమించు కున్నట్టు తెలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

ప్రశ్న:- ప్రస్తుతం జరుగుతున్న రీ సర్వే రైతుల సమక్షంలోనే జరుపుతున్నారా ?

తహశీల్దార్:- ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపడుతున్న రీ సర్వే ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నాం. రైతులకు ఎక్కడ ఎటువంటి లోపాలు జరగకుండా చూసేందుకు ముందు గానే సంబంధిత గ్రామ ప్రజలకు దండోరా రూపంలో, సచివాలయాల వద్ద, ద్వారా ముందుగా రైతులకు తెలియజేసి గ్రామ పెద్దల సమక్షంలో రీ సర్వే నిర్వహిస్తున్నాం. వీటికి సంబంధించిన పత్రాల ఆధారంగా సర్వే నిర్వహిస్తున్నాం.

ప్రశ్న:- ఇప్పటివరకు రీ సర్వే ఎంతవరకు పూర్తయింది ?

తహశీల్దార్:- మండలంలో ఇప్పటివరకు 98% వరకు పూర్తి చేయగలిగాం. ఇంకా గుంకలాం, రాకోడు, కోరుకొండ, జమ్ము నారాయణపురం, గ్రామాల్లో పూర్తిస్థాయి రీ సర్వే చేయాల్సి ఉంది. రైతులు రీసర్వే జరిగేటప్పుడు సంబంధించిన పత్రాలతో ఉండాలని కోరుతున్నాం.

ప్రశ్న:- సరైన హక్కుదారులు ఎవరనేది ఎలా తెలుసుకుంటారు ?

తహశీల్దార్:- భూమికి సంబంధించిన పాత, కొత్త దస్తావేజులను పూర్తిస్థాయిలో తనిఖీ నిర్వహించి గ్రామ పెద్దల సమక్షంలో వారి పాత, ప్రస్తుత హక్కుదారులను కూర్చోబెట్టి మాట్లాడడం జరుగుతుంది. వారి సమస్య పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తున్నాం.

ప్రశ్న:- హక్కుదారుల భూమి తప్పుగా ప్రభుత్వ భూమిగా పడితే ఏం చేయాలి ?

తహశీల్దార్:- హక్కుదారుల భూమి తప్పుగా ప్రభుత్వ భూమిగా పడితే వాటికి సంబంధిత పత్రాలు పట్టుకొని తహశీల్దార్ కార్యాలయంకు అర్జీ పెడితే దీనిని కలెక్టర్ దృష్టిలో పెట్టి సమస్య పరిష్కరించేందుకు ప్రయత్నిస్తాం.

ప్రశ్న:- గతంలో కొన్ని టైప్ రైటింగ్ వల్ల సమస్యలు వచ్చాయి వాటి కోసం ఏం చేస్తున్నారు?

తహశీల్దార్:- గతంలో టైప్ రైటింగ్ వల్ల కొన్ని సమస్యలు ఉన్నాయని నా దృష్టికి వచ్చాయి. అందుకే ఆ పత్రాలను పరిశీలించి ఎక్కడ తప్పు జరిగిందో చూస్తున్నాం.

ప్రశ్న:- అన్నదమ్ముల మధ్య ఉన్న భూ తగాదాలకు ఎటువంటి పరిష్కారం చేస్తున్నారు ?

తహశీల్దార్:- అన్నదమ్ముల మధ్య ఉన్న భూ తగాదాలను పరిష్కరించేందుకు గ్రామ పెద్దల సమక్షంలో ఇరు వర్గాలను కూర్చోబెట్టి చర్యలు చేపడుతున్నాం. వాళ్లు కూడా వారు కూడా కొన్ని సమయాల్లో సమన్వయం పాటించాల్సి ఉంటుంది.

ప్రశ్న:- ఇంతవరకు అన్నదమ్ముల భూమి తగాదాల్లో ఎంతవరకు సమస్యలు పరిష్కరించారు ?

తహశీల్దార్:- తమ పరిధిలో ఉన్న అన్ని గ్రామాలలో ఇప్పటికే పెద్దమనుషుల సమక్షంలో కూర్చోబెట్టి వారసత్వ భూమిని పంచేందుకు ప్రయత్నం చేశాం. కొంతవరకు మంచి ఫలితాలను సాధించాం. మరికొన్ని పెండింగ్లో ఉన్నాయి వాటిని కూడా పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తున్నాం.

కృష్ణమహంతిపురం సొసైటీకి సమర్ధవంతమైన నాయకత్వం అవసరం

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామేశ్వరరావు

విశాలాంధ్ర - శృంగవరపుకోట రూరల్: శృంగవరపుకోట ప్రాంతంలోని కృష్ణమహంతిపురం సొసైటీకి సమర్ధులైన నాయకుల్ని నియామకం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ సుమారు 7.5 కోట్ల రూపాయల నిధులు ఉన్న ఈ సొసైటీ అభివృద్ధి కీలకమని, ప్రజలకు, రైతులకు న్యాయం చేసే సమర్ధవంతమైన నాయకత్వం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. గతంలో ఈ ప్రాంతంలో సొసైటీకి సంబంధించిన ఒక ఆస్తిగా పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయబడిందని, కానీ అది ప్రస్తుతం పనిచేయడం లేదని కామేశ్వరరావు గుర్తు చేశారు. సొసైటీ అభివృద్ధికి సమర్ధత కలిగిన వ్యక్తులను నియమించాలని, వర్గ విభేదాలకు తావు ఇవ్వకూడదని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఈ విషయంలో తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

విశాలాంధ్ర - భోగాపురం: ముఖ్యమంత్రి సహాయ నిధి కింద విడుదలైన రూ. 1,95,333 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే లోకం మాధవి తన కార్యాలయంలో లబ్ధిదారునికి బుధవారం అందజేశారు.

మండలంలోని ముంజేరు గ్రామానికి చెందిన పెద్ది ఉమకు ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.1,95,333 చెక్కును స్వయంగా అందజేశారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తోందన్నారు. అర్హులైన అవసరమైన ప్రతీ ఒక్కరికి సహాయం అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భోగాపురం మండల జనసేన నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలలను సందర్శించిన ఎంఈఓ

విశాలాంధ్ర - వేపాడ: మండలంలోని చామలాపల్లి, దబ్బి రాజపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను మండల విద్యాశాఖాధికారి పి.బాల భాస్కరరావు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల పరిసరాలు, తరగతి గదులు, కిచెన్ గార్డెన్ పరిశీలించారు. విద్యార్థుల వర్క్ బుక్స్ పరిశీలించారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం నిర్వాహకులను కలసి తగు సూచనలు చేశారు. ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి ఎస్ఆర్‌కెవిఎం కిట్స్ ఆన్‌లైన్ డిస్ట్రిబ్యూషన్, మొదలగు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెరువులో పడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర - గంట్యాడ: గంట్యాడ మండలం రామవరం గ్రామం యాత వీధికి చెందిన కొల్లి సూరిదేముడు (41) రామవరం గ్రామంలోని అయ్యన్న బంద చెరువుకు బహిర్భూమికి వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి మరణించాడు. ఈయనకి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆగస్టు 16న పిఆర్ మినిస్టీరియల్ జిల్లా ఉద్యోగ సంఘం ఎన్నికలు

విశాలాంధ్ర - విజయనగరం: ఆగస్టు 16న పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల జిల్లా సంఘం ఎన్నికలు నిర్వహించనున్నామని ప్రస్తుత జిల్లా అధ్యక్షుడు సిహెచ్. మురళి తెలిపారు. ఉదయం 10.30 గంటలకు జిల్లా పరిసత్ సమావేశ మందిరంలో జరిగే ఈఎన్నికలకు పరిశీలకులుగా విశాఖ జిల్లా అధ్యక్షులు ఎస్.సత్తిబాబు తూర్పుగోదావరి జిల్లా ఎపిఎన్‌జిజివో జాయింట్ సెక్రటరీ ఎన్ఎంకెజి ప్రసాద్‌లు వ్యవహరిస్తారన్నారు. ఎన్నికల అధికారిగా విజయనగరం జిల్లా ఎపిఎన్‌జిజివో అధ్యక్షులు టి.శ్రీధర్‌బాబు సహాయ ఎన్నికల అధికారిగా పట్టణ ఎపిఎన్‌జిజివో అసోసియేట్ అధ్యక్షులు కె. చంద్రశేఖర్‌రావులు వ్యవహరిస్తారన్నారు. ఉమ్మడి విజయనగరం జిల్లాలో ఉన్న అన్ని తాలూకా యూనిట్‌లలో ఉన్న ఓటర్లు తప్పని సరిగా పాల్గొనాలని కోరారు.

విద్యుత్ స్మార్ట్‌మీటర్లతో అదనపు భారం

విశాలాంధ్ర - రామభద్రపురం: స్మార్ట్ మీటర్లు బిగిస్తే ప్రజలపై విద్యుత్ చార్జీల భారం భారీగా పెరుగుతుందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అనమండ ఆనందరావు అన్నారు. వామపక్షాలు పిలుపులో భాగంగా బుధవారం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద స్మార్ట్ మీటర్లపై ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులు కొరకే ఈ స్మార్ట్ మీటర్లను బిగించడం జరుగుతుందని అన్నారు.

ఇప్పటికే ఈ కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీల రూపంలో భారీగా పెంచి పేద ప్రజలు సొమ్మును దోచుకుంటుందని అన్నారు. పేదల కోసం పనిచేస్తామనే ప్రభుత్వాలు పెత్తందారుల కోసం పనిచేయడం చాలా దారుణమని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు బలస శ్రీను, కామ్రేడ్స్ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

సీతంలో ఎంఎస్ఎన్ లాబ్స్ వారిచే ప్రాంగణ నియామకాలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ఎంఎస్ఎన్ లాబ్స్ వారిచే ఇంటర్మీడియట్ వారికి సెల్ఫ్ డైరెక్టివ్ టీమ్స్, బీఎస్సీ వారికి ప్రొడక్షన్ ట్రైనీ కింద ప్రాంగణ నియామకాలు నిర్వహించబడ్డాయి. ఈ ప్రాంగణ నియామకాలలో విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలో ఇంటర్మీడియట్, బీఎస్సీ వారికి స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించి అందులో ఉత్తీర్ణులైన వారికి ఇంటర్వ్యూ నిర్వహించి స్వీయ నిర్దేశక బృందం, బి ఎస్ సి వారికీ ప్రొడక్షన్ ట్రైనీ కింద ఎంపిక చేసుకున్నారు. ఇందులో సుమారు 300 మంది హాజరు అవ్వగా అందులో 50 మందిని ఎంపిక చేసికున్నట్టు ఎంఎస్ఎన్ లాబ్స్ వారు తెలియజేసారు. ఈ ఎంపిక ప్రక్రియను మానవ వనరుల శాఖ డిప్యూటీ మేనేజర్ టి.శివ రామకృష్ణ, అడ్మిన్ శాఖ భాస్కర్, మానవ వనరుల శాఖ ఎగ్జిక్యూటివ్ లక్ష్మి నరసింహ దొర ఆధ్వర్యంలో నిర్వహించారు. సీతం కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ రావు గారు ఎంపిక చేసుకున్న విద్యార్థులకి ఉద్యోగ పత్రాలు అందజేశారు. సీతం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డివి రామ మూర్తి మాట్లాడుతూ ఎమ్ ఎస్ ఎన్ లాబ్స్ వారు గ్రామీణ విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్లేసెమెంట్ ఆఫీసర్స్ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ ఎన్‌సి సి విభాగం పర్యవేక్షణలో నిర్వహించారు.

పోరలి పీఏసీఎస్ అధ్యక్షురాలిగా వంగపండు అలివేణి

విశాలాంధ్ర - దత్తిరాజేరు: పోరలి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షురాలిగా వంగపండు అలివేణి బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిఎసిఎస్‌ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తానని, రైతులకు అవసరమైనటువంటి ఎరువులు, విత్తనాలు, లోన్లుపై ప్రత్యేక దృష్టి సారిస్తానని అన్నారు. తనపై ఎంతో నమ్మకంతో ఇంతటి అవకాశాన్ని కల్పించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్, కొండపల్లి కొండలరావులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా రామారావు, పి.తిరుపతి కూడా ప్రమాణ స్వీకారం చేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొండపల్లి కొండలరావు, ఏఎంసీ చైర్మన్ పివివి గోపాలరాజు, మాజీ ఎంపీపీ బెజవాడ రాజేశ్వరి, మండల పార్టీ అధ్యక్షులు చప్ప చంద్రశేఖర్, టిడిపి ప్రధాన కార్యదర్శి మిత్తిరెడ్డి ఈశ్వరరావు, బోడసింగి సత్తిబాబు, పెద్దింటి మోహన్, గేదెల మంగవేణి, టిడిపి ఉపాధ్యక్షులు మజ్జి మహేష్,గాడి కృష్ణ, తాడ్డి రవి, సీఈవో ఏం బలరాం పాల్గొన్నారు.

పెళ్లి చెడిపోయిందన్న కక్షతో దాడి

- గొడ్డలి, మంచం కోడు కర్రతో తలపై బాదారు
- చావు తప్పి బయట పడ్డ బాధితులు
- పథకం ప్రకారం పిలిపించి కొట్టడంతో పారిపోయిన బాధితుడు

విశాలాంధ్ర - పూసపాటిరేగ: గొడ్డలి, మంచం కోడు, కర్ర వంటి ఆయుధాలతో ఆవేశంతో ప్రత్యర్థుల కుటుంబం మీద దాడిచేసిన సంఘటన మండలంలోని కొప్పెర్ల పంచాయతీ మత్స్యవానిపాలెం గ్రామంలో జరిగింది. స్థానిక ప్రజలు అందించిన వివరాల ప్రకారం గ్రామంలో పళ్ళ సందీప్ అదే గ్రామానికి చెందిన కోలా వారి ఇంటిలో అమ్మాయితో చనువుగా ఉండేవాడు. ఆ అమ్మాయికి ఈ మధ్య కాలంలో వివాహం కుదిరిందని ఆమెను పెళ్లి చేసుకునే వ్యక్తికి మధ్య ఫోన్‌లో సంభాషణ జరగటం వల్ల సంబంధం చెడి చెడిపోయిందన్న కోపంతో ఒక పథకం ప్రకారం కోలా అప్పల నరసయ్య ఫ్యామిలీ చాకచక్యంగా మాట్లాడాలని ఊరికి కొంచెం దూరంలో ఐసు ఫ్యాక్టరీ వద్దకు సాయంత్రం ఏడున్నర సమయంలో పిలిచి కర్రతో వీపు మీద కొట్టగా విషయం అర్థమైన సందీప్ అక్కడినుండి తప్పించుకొని పారిపోయి ఇంటికి వచ్చేసాడు. ఇది తెలిసిన అతని తల్లి తనకొడుకును కొడతారా అని తన ఇంటిదగ్గరే తిట్టడంతో అతని ఇంటికి సుమారు ఐదు ఇళ్లు దూరంలో ఉన్న కోలా వారు అప్పటికే ఇంటికి వచ్చేసి గొడ్డలి, మంచం కోడు, కర్ర కోలా అప్పలనరసయ్య, కోలా వెంకటేష్, కోలా శ్రీను, సూరమ్మలు పైలా బంగారు అనే వారి ఇంటి దగ్గర మాటువేసి పళ్ళ సందీప్ దొరకక పోవటంతో పళ్ళ కృష్ణ, పళ్ళ లక్ష్మణ, పళ్ళ భార్గవీ, పళ్ళ చంటిని కొట్టారు. దీంతో కొట్టిన దెబ్బకు తల పగిలి అతిగా రక్తం రావటంతో భయపడి ఇరు వర్గాలు స్థానిక పోలీస్ స్టేషన్‌కి రాత్రి 9.30 సమయంలో వెళ్లగా పోలీసులు వెంటనే సుందర పేట సి.హెచ్.సి హాస్పిటల్‌కి వెళ్ళి వైద్యం చేయించుకోమని చెప్పారు. పళ్ళ లక్ష్మణకు తలపై 18 కుట్లు వేసి కట్టుకట్టారని, పళ్ళ భార్గవి అమ్మాయికి నెత్తిమీద 4 కుట్లు వేసి కట్టు కట్టి పళ్ళ చంటికి ఎడమ చెయ్యి మధ్య వేలు నరకడం వల్ల పూర్తిగా తెగిపోయింది. అక్కడ కట్టు కుదరదని జిల్లా హాస్పిటల్‌కి వెళ్ళిపొమ్మనగా వెంటనే విజయనగరం కాస్య హాస్పిటల్‌కి తీసుకొని వెళ్లి ఆపరేషన్ చేసి వేలు అతికి నట్టు తెల్పి, కోలా కుటుంబం కూడా కొట్లాటలో కొంత దెబ్బలు తగిలినవి అని మరుసటి రోజు సుందర్ పేట సి.ఎస్.సి.కి వెళ్ళి వైద్యం చేయించుకున్నట్టు తెలిపారు. ఈ విషయం పై స్థానిక పోలీసులను సంప్రదించగా ఎస్.ఐ దుర్గా ప్రసాద్ ఇరువర్గాల మెడికల్ రిపోర్ట్స్‌తో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చెత్త సేకరణపై ప్రజలకు అవగాహన ఉండాలి

డిప్యూటీ ఎంపీడీఓ ఉమా

విశాలాంధ్ర - జామి: చెత్త సేకరణపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన ఉండాలని డిప్యూటీ ఎంపిడివో జి. ఉమా సూచించారు. బుధవారం మండలంలోని అట్టాడ గ్రామంలో ఉదయం చెత్తసేకరణ ప్రక్రియను ఆమె పర్యవేక్షించారు. ఈసందర్భంగా పలు వీదులలో చెత్తసేకరణ బండితోపాటు తిరిగి ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రధానంగా తడి చెత్త, పొడి చెత్తలపై అందరూ అవగాహన కలిగి వుండాలన్నారు. తడిచెత్తను గ్రీన్‌కలర్ డబ్బాలోనూ, పొడిచెత్తను నీలం కలర్ డబ్బులోనూ వేయాలని సూచించారు. రహదారిపై చెత్త వేయరాదని, తద్వారా అంటువ్యాధులు ప్రభలే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ టీడీపీ నేత జనార్ధనరావు పంచాయతీ కార్యదర్శి ఇమంది లక్ష్మి, ఇంజినీరింగ్ అసిస్టెంట్ మురళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

విశాలాంధ్ర - తెర్లాం: మండలంలో బుధవారం బొబ్బిలి డీఎస్పీ భవిత రెడ్డి సంకల్పం సమావేశం పెరుమాలి మోడల్ స్కూల్ విద్యార్థులతో నిర్వహించారు.

విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అలాగే పెరుమాలి గ్రామ సచివాలయంలో గ్రామ సభ సమావేశం నిర్వహించి గ్రామంలో ఉన్న ప్రజలు ఎటువంటి అల్లర్లకు పాల్పడకుండా సోదరభావంతో కలిసిమెలిసి ఉండాలి అన్నారు. ఈ సమావేశంలో తెర్లాం ఎస్ఐ సాగర్ బాబు, మోడల్ స్కూల్ చైర్మన్ అడ్డూరి రామినాయుడు, పెరుమాలి సర్పంచ్ ప్రతినిధి అప్పచ్చి రాజు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాల బాటసారి గోక రమేష్ బాబు

విశాలాంధ్ర - విజయనగరం, కంటోన్మెంట్: బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ కోసం పని చేసిన ఉద్యమ నాయకుడు గోక రమేష్ అని ఆయన సంస్మరణ సభలో జె.వి.ప్రభాకర్, బీశెట్టి బాబ్జి, ఒమ్మి రమణ పేర్కొన్నారు. విజయనగరం అమర్ భవనంలో పాటలతూటా ఉదయ భాస్కర్ అధ్యక్షతన జరిగిన సంస్మరణ సభలో ముందుగా గోక రమేష్ బాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర దళిత హక్కుల ప్రెసిడెంట్ జె.వి. ప్రభాకర్ మాట్లాడుతూ దళిత హక్కులే మానవ హక్కులని నినదించి రాజ్యాంగ రక్షణ కోసం పని చేసిన ఉద్యమనేత గోక రమేష్ అని కొనియాడారు. దళిత హక్కుల పోరాట సమితి ద్వారా వివక్షతను వ్యతిరేకంగా దళిత గిరిజనుల హక్కులు సాధనే ధ్యేయంగా రమేష్ పని చేశారని వివరించారు. బహుజనులు రాజ్యాధికార సాధన వైపు అడుగులు వేయాలని రాజ్యాంగ ద్రోహులను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.ప్రభాకర్, కొమ్ము సొమ్ములు, బొత్స బుద్ధుడు, పి.చిట్టిబాబు, రేగేటి సంతోష్, అర్జీ శివప్రసాద్, సోము మురళి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి

వామపక్ష ప్రజా సంఘాల ఐక్యవేదిక డిమాండ్

విశాలాంధ్ర - బొబ్బిలి: మతోన్మాద బీజేపీ ప్రధాని నరేంద్ర మోడీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా, కార్మిక, రైతు ఆదివాసీల వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారని, తక్షణమే స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ మునకాల శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు పి.శంకరరావు, ఇఫ్టూ నాయకులు పి.లక్ష్మణరావు, రైతు సంక్షేమ సంఘం అధ్యక్షులు వేమిరెడ్డి లక్ష్మునాయుడు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.గోపాలం డిమాండ్ చేశారు. పట్టణంలో బుధవారం స్మార్ట్ మీటర్లను రద్దు చేసి సర్దుబాటు చార్జీలు దోపిడీని అరికట్టాలని కోరుతూ వామపక్ష ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలను పెంచి ప్రజలపై రూ.32వేల కోట్లు భారం వేసిందన్నారు. విద్యుత్ బాదుడు ఉండదని చెప్పి టీడీపీ, జనసేన, బీజేపీ అధికారంలోకి వచ్చి వైసీపీ విధానాలనే అమలు చేస్తుందని విమర్శించారు. ఆధాని స్మార్ట్ మీటర్లు పేరుతో ప్రజలను దోపిడీ చేసేందుకు ప్రభుత్వాలు పూనుకున్నాయన్నారు. ఆధాని కంపెనీ రాష్ట్రంలో 2కోట్ల మంది వినియోగదారులకు పాత మీటర్లను తొలగించి కొత్త స్మార్ట్ మీటర్లను వేయడం మీటర్ మార్పు కాదని, విద్యుత్ పంపిణీ ప్రైవేటీకరణకు, కార్పోరేట్లకు కట్టబెట్టడానికి చేస్తున్న కుట్ర అని విమర్శించారు. స్మార్ట్ మీటర్లకు, సర్దుబాటు చార్జీలకు వ్యతిరేకంగా ఆగస్టు 5న ఉదయం 10 గంటలకు విద్యుత్ శాఖ డివిజనల్ కార్యాలయం వద్ద నిరసన చేపడతామని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు యుగంధర్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కె.పుణ్యవతి, తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయంలో సౌకర్యాలు కరువు

చాలీ చాలని స్త్రీ నిధి భవనంలో తహశీల్దార్ కార్యాలయం

మరమ్మతులకు నోచుకోని పాత కార్యాలయం

విశాలాంధ్ర - మెరకముడిదాం: స్థానిక తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది అసౌకర్యాలు నడుమ చాలీ చాలని స్త్రీ నిధి భవనంలో విధులు నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలో సుమారు నాలుగు దశబ్దాల క్రితం లక్షలాది రూపాయలు వెచ్చించి తహసీల్దార్ కార్యాలయాన్ని నిర్మించారు. ఆ భవనం కొన్ని సంవత్సరాల క్రితం పూర్తిగా మరమ్మతులకు గురికావటంతో ఏ క్షణాన ఏమి జరుగుతుందోనన్న భయంతో తహశీల్దార్ సిబ్బంది కొన్ని సంవత్సరాలు నుండి స్త్రీ నిధి భవనంలో విధులు నిర్వహిస్తున్నారు. ఈ భవనంలో కనీస సౌకర్యాలు కరువయ్యాయి. రికార్డులు ఉంచుకోవటానికి గాని, సిబ్బంది వేరు వేరుగా విధులు నిర్వహించటానికి గాని, సిబ్బందికి మరుగుదొడ్లు సౌకర్యంగాని లేదు. నెలకోసారి మండల డీలర్లతో సమావేశం నిర్వహించేందుకు కూడా సమావేశ మందిరం కూడా కరువైంది. ప్రభుత్వ కార్యాలయాలు నిర్మాణానికి, మరమ్మతులకు ప్రభుత్వం ఏటా కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నప్పటికీ మెరకముడిదాం తహశీల్దార్ కార్యాలయం బాగు గురించి అధికారులు గాని పాలకులు గాని పట్టించుకున్న పాపాన పోలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం అభివృద్ధికి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

సచివాలయం సిబ్బందికి సన్మానం

విశాలాంధ్ర - గుర్ల: మండలంలో తెట్టింగి సచివాలయం సిబ్బంది బదిలీపై వెళ్లిన వారిని సర్పంచ్ జమ్ము పార్వతి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సచివాలయం వ్యవస్థ ద్వారా గత ఐదేళ్లు ప్రజలకు, ప్రభుత్వానికి వారిదిగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జమ్ము స్వామినాయుడు, ఎంపీటీసీ ప్రతినిధి జమ్ము లచ్చన్న, ఉప సర్పంచ్ గురమ్మ, పంచాయతీ కార్యదర్శి బి. గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర - రాజాం: రాజాం టీడీపీ కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీ మోహన్ పంపిణీ చేసారు. రాజాం మండలం ఒమ్మి గ్రామానికి చెందిన బురాడ పున్యవతికి రెండు లక్షల 17వేల రూ..790ల చెక్కును పంపిణీ చేసారు. వంగర మండలం,మద్దువలస గ్రామంకు చెందిన తుర్ల గంగులకు 73వేల రూ.300ల చెక్కును పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్యసేవలో లబ్ధిపొందని పేద ప్రజలకు, ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు భరోసాగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గురవాణ నారాయణరావు, దుప్పల పూడి శ్రీను, శాసపు రమేష్, లచ్చుభుక్త కృష్ణమూర్తి, మాడుగుల జయరాం పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నివారించి...ప్రాణాలు కాపాడండి..

విశాలాంధ్ర - చీపురుపల్లి: చీపురుపల్లి మేజర్ పంచాయతీ పరిధిలో విచ్చలవిడిగా ప్లాస్టిక్ గ్లాసులు, కవర్లు విక్రయాలు జరుపుతున్నారు. వ్యాపారులు కాలుష్యం పెరుగుదలకు దోహదపడుతున్నారు. పలు దుకాణాలలో ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు, టీ దుకాణాల్లో సైతం విచ్చలవిడిగా వినియోగదారులకు అందజేస్తుండడంతో పలువురు క్యాన్సర్ రోగాలకు గురై ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా గుట్కాలు, పాన్ పరాగ్‌లు కూడా విచ్చలవిడిగా అమ్మచూపడంతో పోలీసు అధికారులు చేస్తున్న హెచ్చరికలు సైతం నామమాత్రంగానే మిగులుతున్నాయి. మత్తు పదార్థాలకు, పానీయాలకు బానిసలు కాకుండా ఉన్నత విద్యలను అభ్యసించి ఉత్తమ భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలంటూ పోలీస్ అధికారులు చేస్తున్న ప్రచారాలు నిర్వీర్యం అవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు సంయుక్తంగా ప్లాస్టిక్‌తోపాటు మత్తు పదార్థాలైన ఖైనీ, గుట్కాలను నిషేధిస్తూ అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

విష జ్వరాల బారినపడకుండా స్ప్రేయింగ్

విశాలాంధ్ర-తెర్లాం : మండలంలో బుధవారం కూనాయవలస గ్రామ పంచాయతీలో వర్షాకాలంలో ప్రజలు విష జ్వరాలు బారిన పడకుండా నూతుల్లో, భావిల్లో డ్రైన్స్‌లో ఏబెట్టి రసాయనం, బ్లీచింగ్, వినాయాలు మొదలుగునవి స్ప్రేయింగ్ చల్లటం జరిగింది. అని సర్పంచ్ విజయబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోడెల విజయబాబుతో పాటు ఎంపీటీసీ బొమ్మి శ్రీనివాసరావు, సెక్రటరీ కిల్లడా మధు, హెల్త్ సిబ్బంది ఎస్. లక్ష్మణరావు, ఏ ఎన్ ఎం సీత, ఎం ఎల్ హెచ్ పి.ఉషా, కే.ఈశ్వరి, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

వసతి గృహాల్లో చదివే విద్యార్థుల విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలి

వైసిపి ఎస్.కోట నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు డి శేఖర్

విశాలాంధ్ర-వేపాడ : రాష్ట్రంలో ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో విద్యనభ్యసించే విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని శృంగవరపుకోట నియోజకవర్గ వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం అధ్యక్షులు దివదారి చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని కొండగంగుపూడిలో గల ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల(ఐటీడీఏ)ను వైయస్సార్సీపి విద్యార్థి విభాగం బృందంతో ఆయన బుధవారం సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా బాలుర వసతి గృహంలో గల వసతులు గురించి అడిగితెలుసుకున్నారు. అలాగే ప్రభుత్వం ప్రతినెల అందిస్తున్న కాస్మోటిక్, చార్జీలు అలాగే విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న భోజన సదుపాయంను ఎలా ఉందని విద్యార్థులని అడుగగా భోజనం నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు లేవని చక్కగా వండి పెడుతున్నారని విద్యార్థులు చెప్పారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ తెగల విద్యార్థుల చదువుల కొరకు ఇంకా మెరుగైన వసతులు కల్పించి విద్యకు బాటలు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట నియోజకవర్గ, విద్యార్థి విభాగం సభ్యులు జాగరపు పార్థ సారథి, గొల్ల దేముడు, అల్లు ప్రతాప్, గవిరెడ్డి కళ్యాణ్, కలవలపల్లి రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

కిల్తంపాలెం నవోదయలో హైదరాబాద్ రీజియన్ హ్యాండ్‌బాల్ మీట్

విశాలాంధ్ర-శృంగవరపుకోట రూరల్ : శృంగవరపుకోట మండలంలోని కిల్తంపాలెంలో గల జవహర్ నవోదయ విద్యాలయంలో హైదరాబాద్ రీజియన్ హ్యాండ్‌బాల్ మీట్ 2025-26 ను దిగ్విజయంగా కొనసాగుతుందని విద్యాలయం ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్ తెలిపారు ఈ సందర్భంగా బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.ఈ క్రీడా మహోత్సవంలో దక్షిణ భారతదేశంలోని ఎనిమిది క్లస్టర్లకు చెందిన అథ్లెట్లు పాల్గొన్నారని. వాటిలో యానాం, ఆదిలాబాద్, కన్నూర్, కరైకల్, ఎర్నాకులం, హావేరి, హసన్, కలబుర్గి క్లస్టర్లు ఉన్నాయని పోటీల నిర్వహణకు ఆంధ్రప్రదేశ్ హ్యాండ్‌బాల్ అసోసియేషన్కు చెందిన ఎస్. రాజారావు నేతృత్వం వహిస్తున్నారని. అలాగే కట్టాశ్రీను, ఎన్.వి.వి. కుమార్ తదితరులు రిఫరీలుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని ఈ పోటీల్లో విజేతలుగా ఎంపికయ్యే అథ్లెట్లు రాబోయే రోజుల్లో బీహార్ రాష్ట్రం నలందాలో జరిగే జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో హైదరాబాద్ రీజియన్ తరఫున పాల్గొననున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యాలయ సిబ్బంది, ఇతర క్లస్టర్ల నుండి వచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు, ఎస్కార్ట్ టీచర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వం ద్వారా కేసుల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్

విశాలాంధ్ర-విజయనగరం కంటోన్మెంట్ : జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ న్యూఢిల్లీ వారి ఆదేశాల మేరకు బుధవారం జిల్లా కోర్ట్ ఛాంబర్‌లో మధ్యవర్తిత్వం ద్వారా కేసుల పరిష్కారం కొరకు కోర్ట్ కాంప్లెక్స్‌లో ఉన్న న్యాయమూర్తులు అందరితో భౌతిక సమావేశము, ఇతర ప్రాంతాల్లో ఉన్న న్యాయమూర్తులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో విజయనగరం జిల్లా జడ్జి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్యక్షులు ఎం.బబిత మాట్లాడుతూ ప్రజలలోకి మరింత ముందుకు తీసుకెళ్లాలని ఈ మధ్యవర్తిత్వం అనే ప్రక్రియ చాలా సులువైనది ఖర్చు లేనిది అని వారికి తెలియజేశారు. ఈ బృహత్తర కార్యక్రమం దేశవ్యాప్తంగా 90 రోజులు పాటు నిర్వహిస్తున్నారని వారు తెలియజేశారు. ఇందులో భాగంగా ఈ దుగువన ఉదహరించిన కేసులను మధ్యవర్తి ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలియజేశారు. ముఖ్యంగా మనోవర్తి కేసులు, ప్రమాద బీమా కేసులు, గృహహింస కేసులు, చెక్ బౌన్స్ కేసులు, వాణిజ్యపరమైన తగాదా కేసులను సులువుగా ఈ మధ్య వర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఇందులో మధ్యవర్తులు న్యాయమూర్తులు ముఖ్య భూమిక పాత్రను పోషిస్తారని న్యాయమూర్తులు కేసుల పరిష్కారానికి తోడ్పాటు అందించాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, ఇతర న్యాయమూర్తులు పాల్గొన్నారు.

త్రైతసిద్ధాంత ఆధ్వర్యంలో ఆగస్టు 16 నుంచి శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్ : విజయనగరం నెల 16 నుంచి 20 వ తేదీ వరకు శ్రీ ఆచార్య ప్రబోధనంద యోగీశ్వర్లు దివ్య ఆశీస్సులతో త్రైతసిద్ధాంతము ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహించనున్నట్లు ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక జిల్లా శాఖ అధ్యక్షుడు వి.శంకరరావు పేర్కొన్నారు. ఈ మేరకు విజయనగరం సమితి కార్యలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రతి ఏటా ఈ ఉత్సవాలను జిల్లా కేంద్ర గురజాడ కళాభారతి ఆడిటోరియంలోనే ఘనంగా నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగానే ఈ ఏడాది కూడా అక్కడే ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. అనంతపురం శ్రీకృష్ణ మందిరం ఆదేశాలు మేరకు గత ఏడాది మాదిరిగానే ఈ ఏడాది ప్రజాప్రతినిధులు, అదికారుల, స్వచ్ఛంద సంస్థల, భక్తులు ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలను నగరంలో ఐదు రోజులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ రోజులు ప్రతి రోజు ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు జ్ఞాన ప్రసంగాలు, నాటికలు, భగవద్గీత శ్లోకాల పోటీలు ఉంటాయని తెలిపారు. గత ఏడాది మాదిరిగానే ఈ ఉత్సవాలను జిల్లా కేంద్రంతో పాటు నెల్లిమర్ల, గజపతినగరం, రాజాం, బొద్దాం బొబ్బిలి తదితర ప్రాంతాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రములో ఆగస్టు నెల 20న పెద్ద సంఖ్యలో భారీగా ఊరేగింపు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ ఉత్సవాల్లో పాల్గొని దేవాదిదేముడు శ్రీకృష్ణుడు ఆశీస్సులు పొందాలని కోరారు.

అమృత హాస్పిటల్‌లో ఫైర్ అవేర్నెస్, మాక్ డ్రిల్

విశాలాంధ్ర-రాజాం : రాజాం పట్టణంలోని అమృత మరియు సురేష్ హాస్పిటల్స్ పనందు రాజాం అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఫైర్ అవేర్నెస్, మాక్ డ్రిల్ కార్యక్రమం ఈరోజు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఫైర్ ఆఫీసర్ పైల అశోక్ నాయకత్వం వహించగా, ఆయనతో పాటు ఫైర్ సిబ్బంది సైతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాస్పిటల్ సిబ్బందికి అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించి తీసుకోవలసిన జాగ్రత్తలపై, ఫైర్ ఎక్స్టింగ్విషర్ల వాడుకపై,సురక్షితంగా బహిర్గమించటానికి పాటించవలసిన మార్గదర్శకాలపై విస్తృత అవగాహన కల్పించబడింది. అనంతరం ఒక ప్రాక్టికల్ మాక్ డ్రిల్ నిర్వహించి, ఎమర్జెన్సీ సమయంలో ఎలా స్పందించాలో ప్రదర్శించబడింది. ఈ కార్యక్రమం ద్వారా హాస్పిటల్ సిబ్బంది అగ్ని ప్రమాదాల పట్ల తీసుకోవలిసిన జాగ్రత్తలు, అవగాహన కల్పించారు.

చివరి రోజున ఐదుగురు సభ్యులు నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర -విజయనగరం : పురపాలక శాఖ జారీ చేసిన స్టాండింగ్ కమిటీ ఎన్నిక షెడ్యూల్ అనుసరించి నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ ఎన్నిక ప్రక్రియలో భాగంగా బుధవారం నామినేషన్లు చివరి రోజున ఐదుగురు సభ్యులు నామినేషన్ దాఖలు చేశారు. విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఛాంబార్ లో ఈ మేరకు తమ నామినేషన్ పత్రాలను కమిషనర్ కు అందజేశారు.ఎస్ వివి రాజేష్, అల్లు చాణక్య, సుంకర నారాయణస్వామి, జివి రంగారావు, రేగాన రూపాదేవి అను ఐదుగురు సభ్యులు నామినేషన్ పత్రాలను అందజేశారు. వాటిని స్వీకరించిన కమిషనర్ పల్లి నల్లనయ్య, సంస్థ కార్యదర్శి హెూదాలో సహాయ కమిషనర్ కిల్లనా అప్పలరాజు తో కలిసి నామినేషన్ వేసిన సభ్యుల వివరాలతో కూడిన పత్రాన్ని నోటీసు బోర్డులో అతికించారు. నామినేషన్ దాఖలు ప్రక్రియలో పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

దుకాణాల అద్దె బకాయలను 30వ తేదీలోగా చెల్లించాలి

విశాలాంధ్ర -విజయనగరం : నగరపాలక సంస్థ ఆధీనంలో ఉన్న దుకాణాల అద్దె బకాయలను ఈనెల 30వ తేదీలోగా చెల్లించాల్సిందేనని సహాయ కమిషనర్ కిల్లాన అప్పలరాజు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఐడిఎస్ఎంటి షాపింగ్ కాంప్లెక్స్ లో ఉన్న దుకాణాలలో బకాయి ఉన్న యజమానులకు స్పష్టం చేశారు. ఐడియాస్ ఏంటి షాపింగ్ కాంప్లెక్స్ లో మొత్తం 157 దుకాణాలు ఉండగా వాటిలో 49 దుకాణదారులు అద్దెబకాయిలు ఉన్నట్లు గుర్తించారు. లక్ష రూపాయలు పైబడి బకాయి ఉన్న దుకాణాలు 15 వరకు ఉన్నట్లు గుర్తించారు. దీర్ఘకాల,మొండి బకాయిలు ఉన్న దుకాణాలకు సహాయ కమిషనర్ కిల్లాన అప్పలరాజు, రెవెన్యూ బృందంతో వెళ్లి బకాయి వసూళ్ళకు పట్టుబట్టారు. దీంతో కొంతమంది గురువారంలోగా చెల్లిస్తామని తెలిపారు. ఈ నెలాఖరులోపు బకాయిలు చెల్లించకుంటే దుకాణాలను మూసివేయడంతో పాటు తదుపరి చర్యలు చేసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌తో ఎమ్మెల్యే బేబీనాయన సమావేశం

విశాలాంధ్ర-బొబ్బిలి : కూటమి ప్రభుత్వం రైతులకు ఇవ్వనున్న అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి ఎటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని, అర్హులైన ప్రతి రైతుకు ఈ పథకం అందేలా చూడాలని ఎమ్మెల్యే ఆర్వీ.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ని కోరారు. నియోజకవర్గానికి సంబంధించి పూర్తి మౌలిక సదుపాయాల కల్పన మరియు త్రాగు నీటి సమస్యలపై కలెక్టర్‌తో చర్చించి, వాటి పరిష్కారానికి కలెక్టర్ సహకరించాలని కోరారు.అందుకు సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ అన్నదాత సుఖీభవ పథకం అమలులో ఎమ్మెల్యే సూచనలను పరిగణనలోకి తీసుకుంటామని మరియు బొబ్బిలి నియోజకవర్గ మౌలిక సదుపాయాల కల్పనలో తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

పట్టు శాఖ అధికారులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన

విశాలాంధ్ర-విజయనగరం : పట్టు, ఉద్యాన శాఖల సంచాలకులు, గుంటూరు,ఆంధ్ర ప్రదేశ్ వారి ఆదేశాల మేరకు పట్టు శాఖ లో పని చేయుచున్న మండల అధికారులకు, జిల్లా శాఖ కార్యాలయ సిబ్బందికి, సమాచార హక్కు చట్టం పై బుధవారం వేణుగోపాలపురంలో నున్న పట్టు శాఖ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పట్టు అధికారి సాల్మన్ రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డివిజినల్ పౌర సంబంధాల అధికారి ఎస్. జానకమ్మ సమాచార హక్కు చట్టం ప్రాముఖ్యతను, పి.ఐ.ఓ., ఏ.పి.ఐ.ఓల బాధ్యతలను వివరించారు. సమాచారాన్ని భద్రపరచుట, పారదర్శకంగా ప్రజలకు అందుబాటులో ఉంచాలని, 4-1 బి ద్వారా ప్రదర్శించుట చేయాలనీ వివరించారు. ఆర్.టి.ఐకు సంబంధించి రిజిస్టర్లను నిర్వహించాలని, దరఖాస్తులను నిర్దేశిత గడువు లోగా డిస్పోజ్ చేయాలనీ, లేని యెడల పెనాలిటి చెల్లించవలసి వస్తుందని వివరించారు. ఆర్.టి.ఐ.పై వెలువడిన పలు జడ్జిమెంట్లపై చర్చించారు.

నరసింగరావుకి శుభాకాంక్షలు తెలిపిన మాతా బుజ్జి

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్ : కుటుంబ సభ్యులతో కలిసి విజయనగరం మార్కెట్ కమిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన కర్రోతు వెంకట

నరసింగరావుకి, వైస్ చైర్మన్ బొబ్బాది చంద్రనాయుడుకి శుభాకాంక్షలు తెలిపిన పట్టణ తెలుగు యువత అధ్యక్షులు మాతా బుజ్జి

ఎమ్మెల్యే కొండ్రు పరామర్శ

విశాలాంధ్ర-రాజాం : మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మేల్యే కోండ్రు మురళీ మోహన్. రాజాం టౌన్ అధ్యక్షులు నంది సూర్య ప్రకాశరావు కు ఇటీవల కాలంలో కంటికి శస్త్ర చికిత్స జరగటంతో వారిని ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గురవాణ నారాయణరావు, దుప్పల పూడి శ్రీను, శాసపు రమేష్ కుమార్, ముగడ శ్రీను వాసరావు, లచ్చుభుక్త కృష్ణమూర్తి, గన్ను రమేష్, సురేంద్ర , వల్లూరి గణేష్, శాసపు రాజేష్, శ్రీను, చిట్టి, చల్లా భుజంగరావు, మాదుగుల జయరాం, తదితర కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్‌ని కలిసిన ఎమ్మెల్యే బేబీనాయన

విశాలాంధ్ర-బొబ్బిలి : ఈనెల లో పట్టణం పాత బొబ్బిలి టిబిఆర్ కళ్యాణ మండపం హాల్ లో డీఎస్పీ భవ్య రెడ్డి పట్టణ సీఐ సతీష్ కుమార్‌లు ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలు మత్తు పదార్థాలు రహిత సమాజం కోసం సంకల్పం అవగాహన సదస్సు కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించి, విద్యార్థినీ విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం, మత్తు పదార్థాల వాడకం వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించినందుకు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, సినీహీరో సుమన్ లకు సిబ్బందికి, ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కౌన్సిల్ సమావేశంలో అధికార, ప్రతిపక్ష పార్టీల కౌన్సిల్ సభ్యుల మధ్య రసాభాస

విశాలాంధ్ర-బొబ్బిలి : స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సమావేశం హాల్లో మున్సిపల్ చైర్మన్ రాంబారికి శరత్ బాబు అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అజెండాలో ఉన్న పలు అభివృద్ధి పనులకు సంబంధించిన నివేదిక చదువుతుండగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇంటి గోవిందరావు, పాలవలస ఉమామహేశ్వరరావు, ఎస్ రామకృష్ణ తదితరులు మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి లేకుండా మున్సిపల్ సమావేశం ఏ విధంగా నిర్వహిస్తారని మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి అభివృద్ధి పనులకు సంబంధించిన పల అంశాలు అడుగుతామనే ఉద్దేశంతో సెలవు పెట్టించారని ఆరోపించారు. కార్యాలయం సిబ్బందిని కూడా రాత్రి సమయాల్లో పనులు చేస్తున్నారని మాట వినని సిబ్బందిని బెదిరిస్తున్నారని ఆరోపించారు. వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కౌన్సిల్ సభ్యులు చేసిన ఆరోపణలను మున్సిపల్ చైర్మన్ శరత్ బాబు ఖండించారు. కొంత సమయం ఇరువర్గాలు మధ్య రసాభాస చోటు చేసుకుంది. దీంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఏడుగురు సభ్యులు సభ నుండి బయటికి వెళ్లిపోయారు. అనంతరం అజెండా కాఫీ లో ఉన్న పలు అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలను కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. మల్లంపేట రెవెన్యూ పరిధిలో మాజీ సైనికులకు 50 మందికి ఇంటి స్థలాల కోసం తాసిల్దార్ కార్యాల సిబ్బంది సహకరించిన మూడు ఎకరాల భూమి కౌన్సిల్ తీర్మానం కోసం ప్రవేశపెట్టగా అందుకు కౌన్సిల్ సభ్యురాలు తెంటు పార్వతి ఆ భూములకు అభ్యంతరం తెలిపారు. అందులో తనకు చెందిన భూమి ఉందని ఆ భూములు ఏ విధంగా ఇండ్ల స్థలాలకు ఇస్తారని సామాన్య అధికారులకు ఫిర్యాదు చేస్తానని మున్సిపల్ చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. ఆరవ వార్డు కౌన్సిల్ సభ్యులు గెంబలి శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ వార్డు పరిధిలో గల ప్రజా మరుగుదొడ్లు మరమ్మతులకు గురయ్యాయని వాటిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఐదవ వార్డు కౌన్సిల్ సభ్యులు వెలగాడ హైమావతి మాట్లాడుతూ తమ వార్డులో విద్యుత్తులో వోల్టేజ్ సమస్యలు పరిష్కారానికి విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని కౌన్సిల్ సమావేశానికి ఆ శాఖ అధికారులు హాజరయ్యే విధంగా చూడాలని చైర్మన్ కోరారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ చెలికాని మురళి తదితరులు పాల్గొన్నారు.

మాతృశిశు ఆరోగ్య సంరక్షణ సామాజిక బాధ్యత

100 మంది గర్భిణీలకు పౌష్టికాహార పంపిణి చేసిన రోటరీ క్లబ్

విశాలాంధ్ర-బొబ్బిలి : మాతృ శిశు ఆరోగ్య సంరక్షణ సామాజిక బాధ్యతని ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి జాగాన విజయలక్ష్మి అన్నారు. బుధవారం స్థానిక సంఘవీధిలో ఉన్న పట్టణ ఆరోగ్య కేంద్రంలో బొబ్బిలి రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీహరి, శివకాంత్, కోశాధికారి దేవిడ్ జె విక్టర్ ఆధ్వర్యంలో తల్లి బిడ్డల ఆరోగ్య సంరక్షణలో భాగంగా 100 మంది గర్భిణీ స్త్రీలు కు పౌష్టికాహారాన్ని పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి జాగాన విజయలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ తల్లి బిడ్డల ఆరోగ్యం, సంరక్షణ కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయని అంగన్వాడీ కేంద్రాలు ద్వారా గర్భిణులకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంతేకాకుండా రోటరీ క్లబ్ సంస్థ కూడా గర్భిణీల ఆరోగ్యం కోసం పౌష్టికాహారం అందించడం ఆరోగ్య సంరక్షణలో భాగస్వామ్యం కావటం అభినందనీయంని సేవలను కొనియాడారు. ప్రత్యేక అధిగా హాజరైన రోటరీ జిల్లా చైర్మన్ జె సి రాజు మాట్లాడుతూ అంతర్జాతీయ రోటరీ సంస్థ ప్రపంచ వ్యాప్తంగా మాతృ శిశు ఆరోగ్య సంరక్షణకు ప్రపంచ ఆరోగ్య సంస్థతో కలసి అనేక చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. పోలియో నిర్మూలనంలోరోటరీ ఎనలేని కృషి చేస్తున్నదని ఇప్పటికే 99.9 శాతం పోలియో రహిత ప్రపంచాన్ని ఆవిష్కరించిందన్నారు. యుహెచ్‌సి డాక్టర్ వెంకట్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ప్రసవించే నెల వరకు డాక్టర్ పర్యవేక్షణలో ఉండాలన్నారు. అనంతరం హాజరైన 100మంది గర్భిణీలకు 25 వేలు విలువైన ఖర్జురాలు, వేరుశనగ ఉండలు, బత్తాయిలు, జామకాయలు తదితర ఆహారాన్ని పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు గెంబలి శ్రీనివాసరావు, శ్రీనివాసరావు, కౌన్సిల్ సభ్యులు బొత్స సురేష్స, త్యన్నారాయణ చేతులమీదుగా పంపిణీ చేశారు. యుహెచ్‌సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం

విశాలాంధ్ర-విజయనగరం కంటోన్మెంట్ : బుధవారం నాడు ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నగరంలో నీ మహిళా ప్రాంగణంలో న్యాయ అవగాహన సదస్సును నిర్వహించినారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి,సీనియర్ సివిల్ జడ్జ్ ఏ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా హేయమైన చర్యని ఇది వ్యవస్థీకృత నేరం ఈ దోపిడీని అంతం చేయాలి తెలిపారు.. మహిళలు చిన్నపిల్లలను అక్రమ రవాణాకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. అక్రమ రవాణా బాధితుల హక్కుల రక్షణ వారి భద్రతలే ప్రధాన అంశంగా పోలీస్ యంత్రాంగము,జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ పనిచేస్తుందని అక్రమ రవాణా బాధితులకు రక్షణ నష్టపరిహారము, పునరావాసం తో పాటు వారికి తగిన న్యాయ సహాయం అందించేందుకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థతో పాటు పోలీసు యంత్రాంగము స్వచ్ఛంద సంస్థలు కలిసికట్టుగా కృషి చేయాలని తెలిపారు. మహిళ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పిల్లల అక్రమ రవాణా పై పోస్టర్ను జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి చేతులమీదుగాఆవిష్కరించరు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెంట్ మహిళా పోలీస్ స్టేషన్ ఆర్. గోవిందరావు మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ అధికారి టి.విమల కుమారి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ ఎస్ డి వి.ప్రసాద్ రావు,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ జి. హిమబిందు, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ బిహెచ్.లక్ష్మి పోలీస్ అధికారులు,యూత్ క్లబ్ బెజ్జిపురం స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం.ప్రసాద్ రావు పాల్గొన్నారు.

సుపరిపాలనలో తొలి అడుగు

ఏడాది పాలనలో సంక్షేమం, అభివృద్ధి : ఎమ్మెల్యే కొండ్రు

విశాలాంధ్ర-రాజాం : మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మేల్యే కోండ్రు మురళీ మోహన్ బుధవారం రాజాం మున్సిపాలిటీ పరిధి 22వ వార్డులో "సుపరిపాలనలో తొలిఅడుగు" కార్యక్రమం నిర్వహించి ఏడాదిపాలనలో చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో పట్టణ, గ్రామీణ రహదారుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. గత అయిదేళ్ల వైసీపీ పాలనలో పట్టణ గ్రామీణ ప్రాంతాలు మరుగున పడ్డాయని అన్నారు,కూటమి ఏడాది పాలనలోపే పట్టణ గ్రామీణ ప్రాంతాలు రోడ్లు కొత్త పుంతలు తొక్కాయన్నారు,రాజాం మెయిన్ రోడ్డు నిర్మాణ పనులు ఇప్పటికే 90శాతం వరకు పూర్తయ్యాయని అన్నారు. రాజాం నియోజకవర్గం లో ఇప్పటికే వంద కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జోరుగా జరుగుతున్నట్లు వెల్లడించారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబునాయుడు అభివృద్ధి,సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నంది సూర్య ప్రకాశరావు, గురవాణ నారాయణ రావు, గట్టి భాను,సుమల వెంకట మన్మథరావు ,దుప్పల పూడి శ్రీను, శాసపు రమేష్ కుమార్, ముగడ శ్రీను వాసరావు, లచ్చుభుక్త కృష్ణమూర్తి, గన్ను రమేష్ ,సురేంద్ర , వల్లూరి గణేష్,రావు రవీంద్ర,సమతం శ్రీను, శాసపు రాజేష్,శ్రీను,చిట్టి, చల్లా భుజంగరావు,మాదుగుల జయరాం,తదితర కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

221 అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు

జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర -విజయనగరం కంటోన్మెంట్ : స్వచ్ఛభారత్ మిషన్ కార్పొరేషన్ ద్వారా జిల్లాలోని 147 అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్లను ఆగస్టు 15 నాటికి పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. మరుగుదొడ్ల నిర్మాణంపై తమ ఛాంబర్లో బుధవారం వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. మరో 74 కేంద్రాల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్‌కు ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. ఒకటిరెండు రోజుల్లో వీటికి అనుమతి తెప్పిస్తామని, ఆగస్టు 20 నాటికి వీటిని కూడా పూర్తి చేయాలని చెప్పారు. అదేవిధంగా 144 అంగన్వాడీ కేంద్రాలకు ఆగస్టు 20లోగా నీటి సదుపాయం కల్పించాలని ఆదేశించారు. ఆగస్టు మొదటి వారానికల్లా 31 అంగన్‌వాడీ కేంద్రాలకు విద్యుత్ సదుపాయం కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ పిడి టి.విమలారాణి,ఆర్‌డబ్ల్యూ ఎస్.ఎస్.ఈ.కవిత, ఏపిఈపిడిసిఎల్ ఎస్ఈ ఎం.లక్ష్మణరావు పాల్గొన్నారు.

స్వచ్ భారత్ చేపట్టిన దత్తసాయి వాకర్స్ క్లబ్

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్ : సేవా కార్యక్రమాల్లో భాగంగా దత్తసాయి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో "స్వచ్ భారత్" కార్యక్రమాన్ని బుధవారం ఉదయం కొత్తపేట వాటర్ ట్యాంక్ వద్దనున్న మున్సిపల్ కార్పొరేషన్ పార్క్ లో శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా క్లబ్ సభ్యులంతా నడక మైదానంలో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని అంతా ఏరివేసి, మొక్కలు,పిచ్చిమొక్కలను, తొలగించి శుభ్రపరిచారు. ఈ సందర్భంగా దత్తసాయి వాకర్స్ క్లబ్ అధ్యక్షులు శేష శైలజ మాట్లాడుతూ సేవాకార్యక్రమాల్లో భాగంగా స్వచ్ భారత్ కార్యక్రమాన్ని చేపట్టామని పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ముందుకెళ్తామని అన్నారు.

వీధివిక్రయదారులకు 10వ తేదీలోపు గుర్తింపు కార్డులు అందజేయాలి

విశాలాంధ్ర-విజయనగరం : నగర వ్యాప్తంగా గుర్తించిన వీధివిక్రయదారులకు ఆగస్టు 10వ తేదీలోపు గుర్తింపు కార్డులను అందజేయాలని వెల్ఫేర్ కార్యదర్శులకు, కమ్యూనిటీ ఆర్గనైజర్లకు విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశించారు. ఈ మేరకు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వీధి విక్రయదారుల సర్వేను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న విషయం తెలిసిందేనన్నారు. ఇప్పటికే పూర్తి చేసిన సర్వే వివరాలు ప్రకారం వీధివిక్రయదారులకు వెల్డింగ్ సర్టిఫికెట్లతో పాటు గుర్తింపు కార్డులను కూడా అందించాల్సి ఉందన్నారు. ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశాల మేరకు ఆగస్టు 10వ తేదీ లోపు 150 రూపాయలు స్వీకరించి గుర్తింపు కార్డులను, వెండింగ్ సర్టిఫికెట్లను అందజేయాలని చెప్పారు. ఈ ప్రక్రియలో అలసత్వం వహించిన సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోబడునని తెలిపారు. ఈ సమావేశంలో టి పి ఆర్ ఓ సింహాచలం పాల్గొన్నారు.

కర్రోతుకు బిజెపి నాయకుల అభినందనలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: విజయనగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యత లు స్వీకరించిన కర్రోతు నరసింగరావు (టిడిపి) వైస్ చైర్మన్ గా బొబ్బాది చంద్రినాయుడు (జనసేన)లకు బిజెపి నాయకులు బుధవారంశుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నరసింగరావు తో చిరకాల స్నేహాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమ%శీ% లో బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు భవిరెడ్డి శివప్రసాద్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు ఇప్పిలి గోపాలకృష్ణ, కంది సీతారాం , ఓబీసీ మోర్చా బూర జగ్గారావు పాల్గొన్నారు.

దత్తత స్వచ్ఛందం...అదొక సామాజిక బాధ్యత: కలెక్టర్

విశాలాంధ్ర - విజయనగరం: బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవడం అన్నది స్వచ్ఛందమేనని, ఏ ఉద్యోగిపైనా ఒత్తిడి తేవడం లేదని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్పష్టం చేశారు. ఇదొక సామాజిక బాధ్యతగా గుర్తించి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వివిధ శాఖల అధికారులతో బుధవారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పి 4, సీజనల్ వ్యాధులు, వ్యవసాయం, పెన్షన్ల పంపిణీపై సమీక్షించారు. జిల్లాలో ఇప్పటికే సుమారు 67,066 బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందని, మూడు రోజుల్లో సర్వే పూర్తిచేసి, వారి వాస్తవ అవసరాలను గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. శనివారం నాటికి ఈ జాబితాను అందజేయాలని స్పష్టం చేశారు. ఈ వర్షాకాలంలో ఎక్కడా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడైనా వ్యాధులు ప్రబలితే ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. తరచుగా త్రాగునీటి పరీక్షలు నిర్వహించాలన్నారు. పారిశుధ్యం మెరుగ్గా ఉండాలని, ఎప్పటికప్పుడు చెత్తను తరలించాలని చెప్పారు. ఆగస్టు 1న పెన్షన్లను ఇంటివద్దకే వెళ్లి పంపిణీ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎరువుల కొరత లేదని కలెక్టర్ మరోమారు స్పష్టం చేశారు. ఇప్పటి అవసరాలకు తగినంతగా యూరియా నిల్వలు ఉన్నాయన్నారు. ఆగస్టు 2న అన్నదాత సుఖీభవ విడుదల చేయనున్న నేపథ్యంలో రైతుల బ్యాంకు ఖాతాల మ్యాపింగ్‌ను సాయంత్రానికి పూర్తి చేయాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఛాంబర్ నుంచి జెసి ఎస్.సేతు మాధవన్, సిపిఓ పి.బాలాజీ, జెడ్‌పి సిఈఓ బివి సత్యనారాయణ, డిప్యూటీ సిఈఓ రామన్, డిఆర్‌డిఏ ఏపిడి సావిత్రి, డిఎంఅండ్‌హెచ్ డాక్టర్ జీవనరాణి పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే సుపరిపాలన సాధ్యం

విశాలాంధ్ర - మెరకముడిదాం: మండలంలో ఊటపల్లి గ్రామంలో "సుపరిపాలనలో తొలి అడుగు"లో భాగంగా ఇంటింటి ప్రచారంలో చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు పాల్గొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు మేరకు సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా శత శాతం అమలపరుస్తున్న ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. పింఛను 4000 రూపాయలకు పెంచి ఒకటవ తేదీన వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు తమ ఇంటి వద్దకే అందజేయడం జరుగుతుందని అన్నారు. తల్లికి వందనం పథకంలో భాగంగా ఎంతమంది విద్యార్థులు ఆ ఇంట్లో చదువుకుంటే అంత మందికి తల్లికి వందనం డబ్బులు వేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా మహిళలకు ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా గ్యాస్ ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తాడ్డి సన్యాసినాయుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోట్ల మోతిలాల్ నాయుడు, ఏఎంసీ చైర్మన్ తాడ్డి చంద్రశేఖర్ (చందు) మండల కార్యదర్శి కె. ధనంజయ యువనాయకులు సిరిపూరి వెంకటపతి రాజు, రెడ్డి పైడన్న, మండల అభివృద్ధి అధికారి జి. భాస్కరరావు, మండల రెవెన్యూ తహసిల్దార్ సులోచన రాణి, పంచాయతీరాజ్ ఏఈ హరికృష్ణ, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చెన్నై షాపింగ్ మాల్‌లో ఉద్యోగులు తొలగింపు

షాపు వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: చెన్నై షాపింగ్ మాల్ లో పనిచేస్తున్న ఉద్యోగులను 100 మందిని షాప్ యాజమాన్యం బుధవారం నుంచి ఆపేయడంతో వారంతా సి ఐ టి యు ఆధ్వర్యంలో షాపింగ్ మాల్ వద్ద ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సి ఐ టి యు నగర కార్యదర్శి బి.రమణ, ఉపాధ్యక్షులు రెడ్డి శంకరరావు లు మాట్లాడుతూ చెన్నై షాపింగ్ మాల్‌లో అన్యాయంగా బుధవారం నుంచి విధుల్లోకి రావొద్దంటూ నిలిపివేయడం అన్యాయమన్నారు. ఇదే షాపింగ్ మాల్ ను నమ్ముకొని చేరినవారిని అర్థంతరంగా ఆపేయడం దారుణమన్నారు. తొలగించిన ఉద్యోగులను విధుల్లోకి తీసుకొనే వరకు ఇక్కడేనుంటామని షాపింగ్ మాల్ వద్ద ఆందోళన సాగించారు. ఉదయం 9.30 గంటల నుంచి షాప్ లోకి ఎవ్వరిని వెళ్లనీయకుండా ఉద్యోగులు షాపు ముందు బైఠాయించి ఆందోళన చేపట్టారు. యాజమాన్యం దిగివచ్చే కదిలేదులేదంటూ ఆందోళన కొనసాగించారు. దీంతో యాజమాన్యం తరుపున ప్రతినిధి శేషు వచ్చి నాయకులను చర్చలకు పిలిచారు. ఏ నిర్ణయమైన కార్మికులు ముందే చర్చించాలని చెప్పడంతో అక్కడే నాయకులతో మాట్లాడారు. ఎవ్వరిని తీయడం లేదని, కొంతమందిని హైదరాబాద్ లో ఉన్న షాప్ కి వెళ్ళమని చెప్పడం జరిగిందని చెప్పడం జరిగింది. ఎవ్వరిని పంపించమని ఇక్కడే ఉంచుతామని నాయకులకు ఉద్యోగుల ముందు చెప్పారు. దీంతో పాటు కనీస వేతనాలు అమలు చేయాలని, పీఎఫ్ , ఈ ఎస్ ఐ అమలు చేయాలని, మహిళా ఉద్యోగులు పట్ల సెక్యూర్టీ గార్డులు వేధింపులు చేస్తున్నారని అలా అయితే కేసు పెడతామని, వెయిటింగ్ హాల్ ఏర్పాటు చేయాలని, లంచ్ టైమ్ పెంచాలని, మహిళా ఉద్యోగులను రాత్రి 9 గంటలకు పంపించాలని యాజమాన్యం దృష్టికి నాయకులు తీసుకెళ్లారు. మా డిమాండ్ల అన్ని రాత పూర్వక హామీ ఇస్తేనే ఆందోళన విరమిస్తామని చెప్పారు. దీంతో యాజమాన్య ప్రతినిధి సమస్యలు అన్ని పరిష్కరిస్తామని,రాత పూర్వక హామీ ఇస్తామని చెప్పడంతో కార్మికులు ఆందోళన విరమించారు. కార్యక్రమంలో చెన్నై షాపింగ్ మాల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

స్నేహభావంతో సేవలందించాలి

విశాలాంధ్ర - చీపురుపల్లి: రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వచ్చే ప్రతి ఒక్క కక్షిదారునితో స్నేహభావంతో మెలిగి సేవలను అందజేయాలని జిల్లా రిజిస్టర్ టి. ఉపేంద్ర సిబ్బందికి సూచించారు. బుధవారం నాడు చీపురుపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో రికార్డులను పరిశీలించి అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వచ్చే ప్రతి ఒక్కరితో సిబ్బంది స్నేహభావంతో మెలగాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు కట్టుబడి పని చేయాలన్నారు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వచ్చిన పలువురు రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి సబ్ రిజిస్టర్ టి వి వి ఎస్ కె లక్ష్మణరావు, జిల్లా సీనియర్ అసిస్టెంట్ బంగారు రాజు తదితరులు పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా యూత్ క్లబ్ బెజ్జిపురం ఎన్జీవో జిల్లాలో జిల్లా స్థాయిలో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ వారి సహకారంతో అవగాహన సదస్సు మహిళా ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది.యూత్ క్లబ్ బెజ్జిపురం ఎన్జీవో జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ నెట్వర్క్ న్యూఢిల్లీ వారి సహకారంతో జిల్లాలో బాలలకు అందుబాటులో న్యాయం కార్యక్రమం ద్వారా బాల కార్మికత, బాల్య వివాహాలు నిర్మూలంకై ప్రభుత్వ శాఖల సహకారంతో పనిచేయడం జరుగుతుంది. ఈ నెలలో జూలై 15 నుండి 30వ తేదీ వరకు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ చైల్డ్ ట్రాఫికింగ్ పై నిర్వహించిన స్పెషల్ డ్రైవ్, అవగాహన కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో భాగంగా మానవ అక్రమ రవాణా , పిల్లల అక్రమ రవాణా చట్టరీత్యా నేరమని అవగాహన కల్పించడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న అధికారులు ముఖ్యఅతిథి జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ సెక్రటరీ ఏ .కృష్ణ ప్రసాద్ మానవ అక్రమ రవాణా గూర్చి వాటిపై ఉన్న చట్టాలు శిక్షలు గురించి హాజరైన సభ్యులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా మహిళ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ విమల రాణి, మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పి గోవింద రావు , సిడబ్ల్యుసి చైర్పర్సన్ హిమబిందు, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ ఎస్ డి వి ప్రసాద్, జిల్లా బాలల సంరక్షణ అధికారి బిహెచ్ లక్ష్మి , మానవ అక్రమ రవాణా వాటి ప్రభావము సమాజంలో ముఖ్యంగా పిల్లలపైన పడుతున్న తీరుని వివరిస్తూ కుటుంబ వ్యవస్థలో ముఖ్యంగా తల్లిదండ్రులు దృష్టి పెట్టాల్సిన అంశాల పైన అవగాహన కల్పించారు. యూత్ క్లబ్ బజ్జిపురం ఎన్జీవో ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం ప్రసాద్ రావు మాట్లాడుతూ బాల కార్మికత బాలల అక్రమ రవాణా బాల్య వివాహాల నిర్మూలన అంశాలపై విజయనగరం జిల్లాలో ప్రభుత్వ శాఖల సహకారంతో పని చేయడం జరుగుతోందని వివరించారు. ఈ కార్యక్రమంలో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ నుంచి డి గోవిందరావు సబ్ ఇన్స్పెక్టర్ పి స్వాతి, ఎన్ రమేష్, ఆర్ పి ఎఫ్ స్టాఫ్ పాల్గొనడం జరిగింది . ఈ కార్యక్రమాలలో జిల్లా బాలల సంరక్షణ విభాగం సిబ్బంది యూత్ క్లబ్ బెజ్జిపురం ఎన్జీవో సిబ్బంది చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

జర్మనీలో ఉద్యోగాలకు నర్సులకు ఉచిత

విశాలాంధ్ర విజయనగరం టౌన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా ఎస్సీ, ఎస్టీ మహిళలకు జర్మెనీ లో నర్సింగ్ ఉద్యోగాలు కల్పించబడును . ఎస్సీ, ఎస్టీ మహిళలకు జర్మెనీ బాష నేర్చుకోవటం కోసం ప్రత్యక్షంగా ఉచిత శిక్షణ ఇస్తామని ఏ.పి.ఎస్.ఎస్.డి.సి జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి జి.ప్రశాంత్ కుమార్ గారు తెలిపారు. అలాగే మిగిలిన అన్ని కులాలు వారికీ ఆన్లైన్లో లో ఉచిత శిక్షణ ఇస్తామని వెల్లడించారు. నర్సింగ్ పూర్తి చేసిన వారికీ 2 సంవత్సరాలు, జీ ఎం ఎం నర్సింగ్ పూర్తి చేసిన వారికీ 3 సంవత్సరాలు క్లినిక్ లో అనుభవం ఉండాలన్నారు. వయసు 35 సంవత్సరాలు మించకూడదన్నారు. జర్మెనీ బాష పై 8 నుంచి 10 నెలలు శిక్షణ విశాఖపట్నం లో వుంటుందని పేర్కొన్నారు. శిక్షణ తరువాత బి2 పరీక్షా పాస్ అవ్వాలని వెల్లడించారు. ఎంపిక కాబడిన అభ్యర్థులకు 2.40 లక్షల నుంచి 3.10 లక్షలు వరకు వేతనం వస్తుందని చెప్పారు. కావున ఆసక్తి కలిగిని నిరుద్యోగ యువకులు ఏపీ స్టేట్ నర్సింగ్ కౌన్సిల్ సర్టిఫికేట్ కలిగి ఉండాలని, అంతే కాకుండా ఆదార్ కార్డు, కుల ధృవికరణ పత్రం, నర్సింగ్ డిగ్రీ సర్టిఫికేట్, క్లినికల్ అనుభవపత్రం ఉండాలని చెప్పారు.ఆగష్టు 7 తేది లోపు ఆసక్తి కలిగిని యువతీ, యువకులు ధరకాస్తులును ఏపీ స్కిల్స్ డెవలప్మెంట్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు

భూముల మ్యుటేషన్ కరెక్షన్లకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర - వంగర: భూ సమస్యల పరిష్కారంలో భాగంగా మ్యుటేషన్ గాని, కరెక్షన్ గాని వెంటనే వారం రోజుల్లాగా దరఖాస్తు చేసుకోవాలని మొబైల్ డి.టి. రీ సర్వే ఉప తాసిల్దార్ రుకాన శ్రీనివాస్ రావు అన్నారు, .వంగర మండలం జే కే గుమ్మడగ్రామంలో బుధవారం జరిగిన రీ సర్వే గ్రామ సభలో ఆయన మాట్లాడారు. వారసత్వంగా దకలుపడిన భూములు విషయంలో గానే ,పంపకంలో భాగంగా దకలు పడిన భూములుగానీ ఎవరైనా చనిపోయిన వారసులకు చెందిన భూములు విషయంలో గానే అలాగే వన్ బిల్లో అడంగల్ లో ఎటువంటి అక్షర దోషములున్నగాని సవరించుకోటానికి మ్యుటేషన్ కు దరఖాస్తు చేసుకోవాలన్నారు .వి వి ఆర్ పేట సర్పంచ్ బత్తిని గురువులు అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది .ఈ సందర్భంగా ఆయన పలు భూ సమస్యలను సభ ముందు ఉంచారు సమావేశంలో పాల్గొన్న గ్రామ పెద్ద నీటి సంఘం డైరెక్టర్ మరిచర్ల గంగారావు మాట్లాడుతూ జే కే గుమ్మడలో రెవెన్యూ సంబంధమైన సమస్యలు అధికంగా ఉన్నాయన్నారు .ప్రధానంగా చాలా ఏళ్లగా మ్యుటేషన్ కు నోచుకోకపోవడంతో వలుభూ సమస్యల వలన ప్రజలు ఇ క్కట్లకు గురవుతున్నారని తెలిపారు .అమ్మకాలు కొనుగోలు జరక్క బదిలీలు జరక్క అనేక తప్పులతో రెవెన్యూ రికార్డులు రైతులకు పరీక్షగా నిలుస్తున్నాయని అన్నారు. ఈ సందర్భంగా వలు దఫాలు జరిగిన రెవెన్యూ సదస్సులో విన్నవించుకున్న ఫలితం లేకపోయింది అన్నారు గ్రామానికి సంబంధించి సుమారు 103 దరఖాస్తులను సభ దృష్టికి తీసుకువచ్చారు. వీటిని పరిశీలించి న్యాయం చేయాలని కోరారు .వీటిని వీఆర్వో ద్వారా తీసుకోనీ న్యాయం చేస్తామని ఈ సందర్భంగా డిటి హామీ ఇచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో స్థానిక విఆర్‌ఓ తో పాటు వీఆర్వో ఈశ్వరరావు వలువు రైతులు పాల్గొన్నారు.

స్త్రీ నిధి ద్వారా మహిళల ఆర్థికాభివృద్ధి

విశాలాంధ్ర - రామభద్రపురం: స్త్రీ నిధి ద్వారా మహిళలకు ఆర్థికంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా స్త్రీనిధి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వై చిట్టి బాబు అన్నారు. బుధవారము స్థానిక వెలుగు కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఆర్థిక సంవత్సరానికి 283 కోట్ల రూపాయలు రుణ లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. ఇప్పటికే 89 కోట్ల రూపాయలు వివిధ మహిళ గ్రూపులకు అందించడం జరిగిందని అన్నారు. జిల్లాలో 40 వేల గ్రూపులు ఉన్నాయని అన్నారు. మహిళలకు కేవలం 87 పైసల వడ్డీకి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అవసరమైన వారు ఆ యొక్క గ్రూపుల ద్వారా 50 వేల రూపాయల నుంచి లక్ష రూపాయల వరకు శ్రీనిధి ద్వారా రుణం పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వెలుగు కార్యాలయం సీసీలు సిబ్బంది పాల్గొన్నారు.

పోలిపల్లిలో పొలం పిలుస్తుంది

విశాలాంధ్ర - భోగాపురం : సాగులో పెట్టుబడి తగ్గించి ఆదాయం పెంచడమే ధ్యేయంగా పొలం పిలుస్తోంది కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం స్వీకారం చుట్టింది. దీనిలో భాగంగా మండలంలోని పోలిపల్లి పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం వ్యవసాయ అధికారి హైమవతి ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలంలో 500 ఎకరాల వరకు వారి ఎద వేయడం జరిగిందని ఇంకో 600 ఎకరాలు నారుమళ్ళ దశలో ఉందని తెలిపారు. వీటిపై సస్యరక్షణ పద్ధతుల గురించి రైతులకు సూచనలు అందించారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతుల యొక్క పొలాలు సందర్శించారు. వరి వేసే ముందు పంటలో నవధాన్యాలు విత్తనాలు వేసి 40 రోజులు తర్వాత కలిగి ఉండడం వలన వరి పంటకు అవసరమైన పోషకాలు అందుతాయి. దీని వలన రసాయనిక ఎరువులు వేసే అవసరం ఉండదని తెలిపారు. వరి నారుమల్లో జీవామృతం పారించడం వల్ల అవసరమైన పోషకాలు అందుతాయన్నారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులతో ద్రవ జీవ అమృతం తయారు చేయించి దానిని వరి నరు మదుల్లో వేయించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు టీ వెంకట్రావు పి హైందవి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సుదీర్, రామలక్ష్మణ, రైతులు పాల్గొన్నారు.

50 కుటుంబాలు జనసేనలో చేరిక

విశాలాంధ్ర - భోగాపురం : డెంకాడ మండలంలోని కొండరాజు పేట,గంట్లాం గ్రామాల నుండి మొత్తం 50 కుటుంబాలకు చెందిన 60 మంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి చేసి జనసేన పార్టీలో చేరారు. నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం నాగ మాధవి కొత్తగా చేరిన వార్డ్ మెంబర్లు వై. ఆదినారాయణ రెడ్డి, బి.యెర్రయ్య రెడ్డి.గుడిమెట్ల అప్పల రాజు, మర్రి.గురుమూర్తి తదితరులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల ఆశయాలకు అనుగుణంగా పని చేసే జనసేనపై నమ్మకంతో పెద్ద ఎత్తున చేరికలు జరుగుతున్నాయన్నారు. నియోజకవర్గంలో పార్టీ బలో పేతానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పి వాసు దేవరావు,పాలు శ్రీను,జనసేన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యక్తిగత మరుగుదొడ్లు వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - వేపాడ: గ్రామాల్లో ప్రతి ఒక్కరు వ్యక్తిగత మరుగుదొడ్లు వినియోగించుకుంటే ఆరోగ్యవంతమైన జీవితం గడపవచ్చని స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ సర్వే కేంద్ర బృందం సభ్యులు హారిక వినోద్ లు అన్నారు. మండలంలోని వేపాడ,కుమ్మపల్లి గ్రామ పంచాయతీలలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ సర్వే సంబంధించి కేంద్రం బృందం సభ్యులు హారిక, వినోద్ లు బుధవారం పర్యటించారు.ఈ సందర్భంగా గ్రామ ంలో ఉన్న వ్యక్తిగత మరుగుదొడ్డి వినియోగం, పరిసరాల పరిశుభ్రత, డ్రైనేజీ కాలువలు, అంగన్వాడి సెంటర్, హెల్త్ సెంటర్, ప్రభుత్వ పాఠశాల, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ రవికుమార్, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ జి.రాంబాబు,కు మ్మపల్లి గ్రామ సర్పంచ్ నౌడు అరుణ శ్రీనివాస్ రావు పంచాయతీ కార్యదర్శులు, కమల, సచివాలయం, అంగన్వాడి ఆశా వర్కర్, వెలుగు సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్,పాల్గొన్నారు.

వసతి గృహాల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తాం

వైసిపి జిల్లా యువజన విభాగ అధ్యక్షులు ఈశ్వర్ కౌశిక్

విశాలాంధ్ర విజయనగరం టౌన్ పట్టణంలో ఉన్న వసతి గృహాల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగ అధ్యక్షులు ఈశ్వర్ కౌశిక్ అన్నారు బుధవారం వైకాపా అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సూచన మేరకు, మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామినాయకత్వంలో విజయనగరం నియోజకవర్గం యువజన విభాగ నాయకులు విద్యార్థి విభాగ నాయకుల ఆధ్వర్యంలో పట్టణంలో ఎమ్మార్ స్టేడియం ప్రక్కన ఉన్న వసతి గృహాన్ని సందర్శించారు.అక్కడ ఉన్న వసతి పనితీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మహారాజ బాలుర వసతి గృహంలో ఉన్న అసౌకర్యాలైన తమ దృష్టికి తేగలిగితే ఆ సమస్యలు అన్నింటిని నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి సమక్షంలో ఉంచి దానికి తగు వెసులుబాటు కల్పిస్తామన్నారు. నియోజకవర్గంలో ఉన్న వసతి గృహాల్లో అసౌకర్యాలను, లోటు పాటలను జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. వైసిపి ప్రభుత్వం హయాంలో వసతి గృహాలకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు కరుమజ్జి సాయి,యువజన విభాగ నాయకులు భార్గవ్,లంక సురేష్, పవన్, గౌతమ్, వర్ధన్, సాయి, హరీష్, ధనరాజ్, సాయి, మరియు పట్టణ విద్యార్థి విభాగం నాయకులు పోన్నాడా మణికంత, ప్రవీణ్, మనీ భగవాన్, వివేక్, హర్షవర్ధన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

బాబు షూరిటీ-మోసం గ్యారంటీలో శంబంగి

విశాలాంధ్ర - బొబ్బిలి : ఎన్నికల హామీల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం తీవ్రంగా విఫలం చెందిందని హామీలు అమలు చేయని కూటమి ప్రభుత్వం కు ప్రజలు రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు. 10 వార్డు గొల్లపల్లిలో కూటమి ప్రభుత్వం మేనిఫెస్టో ను గుర్తుకు తెస్తూ చేపట్టిన ప్రచార కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘం పరిధిలో గల 10వ వార్డులో మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పట్టణ వైసీపీ నాయకులతో కలిసి చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు చేస్తూ ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు గుర్తుకు చేస్తూ చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాపార్టీ ప్రధాన కార్యదర్శి శంబంగి వేణుగోపాలనాయుడు, పట్టణ పార్టీ అధ్యక్షుడు చోడగంజి రమేష్ నాయుడు,మాజీ మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణరావు,వార్డు ఇంచార్జ్ తుట్ట తిరుపతిరావు,వైసీపీ సీనియర్ నాయకులు ఇంటి గోపాలరావు,తూముల భాస్కరరావు,వివిధ వార్డు ఇంచార్జ్ లు,వైసీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెడితే చర్యలు

జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర విజయనగరం టౌన్: సోషల్ మీడియాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా అనుచితమైన పోస్టులు పెట్టి కుల, మత, రాజకీయ పార్టీల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే వారిపైన, వారిని ప్రోత్సహించే వారిపైనా చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ హెచ్చరించారు.సోషల్ మీడియా ప్రభావం తీవ్రంగా ఉన్న ప్రస్తుత తరుణంలో వాస్తవాలను వక్రీకరిస్తూ మతాలను, కులాలను, రాజకీయ పార్టీలను రెచ్చగొడుతూ వ్యక్తిత్వ హననంకు పాల్పడుతూ ట్విట్టరు, ఫేస్ బుక్, ఇనస్టాగ్రాం, యూట్యూబు, టెలిగ్రాం, వాట్సాప్, లింకిడిన్ వంటి సోషల్ మీడియా ప్లాట్ ఫార్మ్ లో ఎవరికి తోచిన విధంగా వారు పోస్టులు పెట్టి మతాలు, కులాల, రాజకీయ పార్టీల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ, వ్యక్తిత్వ హననంకు పాల్పడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై జిల్లా పోలీసుశాఖ ప్రత్యేకంగా నిఘా పెట్టిందన్నారు. ఇందుకుగాను ఒక పోలీసు బృందాన్ని ప్రత్యేకంగా నియమించి, సోషల్ మీడియాలో వచ్చే పోస్టులను నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. యువత, ప్రజలు సోషల్ మీడియాను పాజిటివ్ కోణంలో వినియోగించుకొని, సాంకేతికతను అందిపుచ్చుకొని, నిర్దేశించుకున్న లక్ష్యానికి చేరుకోవాలన్నారు.

సాగు భూమికి తోటపల్లిని అందించాలి

తోటపల్లి ప్రాజెక్టు అధికారులకు ఎమ్మెల్యే కళావెంకటరావు ఆదేశాలు

విశాలాంధ్ర - చీపురుపల్లి: చీపురుపల్లి నియోజకవర్గంతో పాటు నెల్లిమర్ల, ఎచ్చెర్ల నియోజకవర్గాల్లో ఉన్న చివరి సాగు భూమి వరకు తోటపల్లి ప్రాజెక్టుద్వారా సాగునీటిని అందించాలని శాసన సభ్యులు కిమిడి కళావెంకట రావు అధికారులను ఆదేశించారు. రైతులు వరి నాట్లు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని సాగునీరు తక్షణమే అందించాలని సూచించారు. ఈమేరకు బుధవారం నాడు ఆయన తన క్యాంపు కార్యాలయంలో తోటపల్లి నీటిపారుదల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నాగావళి నదిపై ప్రాజెక్ట్ ను నిర్మించే ఆశయాలు ఎన్నో ఏళ్లగా నిలిచేపోయిందని ప్రాజెక్ట్ నిర్మాణం జరిపి తీరాలానే దీక్షతో ముఖ్య మంత్రి చంద్రబాబు బాబు నాయుడు చేతుల మీదుగా ప్రారంభం జరిగిందని గుర్తు చేశారు. అదేవిధంగా మద్దువలస ప్రాజెక్టు కూడా నిర్మించి చంద్ర బాబు ప్రారంభం చేశారని చెప్పారు. దీంతో శ్రీకాకుళం, విజయనగరం జిల్లో సాగునీరు లభించి రైతులు సంతోషకరంగా ఉన్నారని చెప్పారు. అయితే సమయానికి సాగునీటిని అందించవలసిన బాధ్యత అధికారులపై ఉందని గుర్తుచేశారు. ఈ మేరకు విజయనగరం జిల్లా కలెక్టర్ తోనూ, తోటపల్లి సూపరెంటెండెంట్ తోనూ మాట్లాడారు. సాగునీరు హృదాకాకుండా చూసేందుకు అవసరమైన లస్కర్లను నియమించాలని అధికారులకు సూచించారు. నెల్లిమర్ల నియోజకవర్గం సాగు భూములకు వచ్చేనెలలో సాగునీటిని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తోటపల్లి ఈ ఈ అప్పలనాయుడు డిఈ లు మీసాల హరికృష్ణ నాయుడు, కె. సుచిత్రి, డి. ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

జిందాల్ న్యాయ పోరాటంపై అసత్య ప్రచారాలు తగదు

విశాలాంధ్ర - శృంగవరపుకోట రూరల్: 40 రోజులుగా జిందాల్ మోసాలకు సర్వం కోల్పోయి మమ్మల్ని ఆదుకోవాలని ఆందోళన చేస్తున్న నిర్వాసితుల పట్ల అసత్య ప్రచారాలు చేయడం తగదని జిందాల్ నిర్వాసితులు అన్నారు. చట్టబద్ధంగా మా భూమి మాకు అప్పగించాలని, భూమి కోల్పోయిన రైతులతో ఉద్యోగం పరిశ్రమలో వాటా వంటి ఒప్పందలు అమలు చేయాలన్న డిమాండ్లతో జిందాల్ యాజమాన్యపై నిర్వాసితులు చేస్తున్న పోరాటంలో పేదలవైపున ఉండవలసిన ప్రభుత్వం, నిర్వాసితులను గాలికి వదిలేయడం సిగ్గుచేటు అని జగన్ అన్నారు. జిందాలు యాజమాన్యానికి కొమ్ము కాస్తున్న కొంతమంది పెద్దలు నిరసన శిబిరంలో భూమి కోల్పోయిన వారు లేరని విష ప్రచారాలతో పాటు అవాకులు చవాకులకు సమాధానంగా, రైతులు అందరూ తమ పేరు, సర్వే నెంబరు, భూ విస్తీర్ణంతో సహా పేపర్ పై రాసి చేతులతో పట్టుకొని ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఎవరికైనా ఎటువంటి అనుమానాలు అపోహలు ఉన్న మా వద్దకు వస్తే అన్ని వివరాలతో వారి అనుమానాలను నివృత్తి చేస్తామన్నారు, మా బాధలు ఏమిటో భూమి కోల్పోయిన మాకు మాత్రమే తెలుస్తుందని సెంటు భూము కూడా పోకుండా ఒడ్డున ఉన్న పెద్దలకు ఏం తెలుసని దుయ్యబట్టారు. సర్వం కోల్పోయిన నిర్వాసితులకు న్యాయం చేయకపోగా అన్యాయం చేయడం మానవీయత అనిపించుకోదన్నారు. జిందాల్ మాయ మాటలు నమ్మి భూములు అప్పగించి సర్వం కోల్పోయి, కూలీలుగా మారిన జిందాల్ బాధితులను ఆదుకొని న్యాయం జరిగే వరకు పోరాటం ఉధృతం చేస్తామన్నారు. ఈ ఉద్యమానికి ఇప్పటికే మేధావులు ప్రజాసంఘాలు వివిధ రాజకీయ పక్షాల మద్దతు లభించింది అన్నారు.జిందాల్ పక్షపాతులు అసత్య ప్రచారాలు మానుకోవాలి అని రైతులు హెచ్చరించారు.